# భూతాల యుద్ధం

## మహావాది హనుమంతరాయలు

గత చరిత్రను క్షుణ్ణంగా పరిశీలిస్తే, మానవ నాగరికత యావత్తూ బలాధిక్యతకోసం జరుపుకునే పోరాటాలతో నిండి ఉన్నట్లుగా అనిపిస్తుంది. ఈ యుద్ధాలు చాలా దేశాల్లో చరిత్ర గతులనే మార్చివేసాయి. ఈ యుద్ధాలలో మరణించిన సైనికుల ప్రేతాత్మలు పరలోకంలో కూడ ఇవే యుద్ధాలను చేసినట్లుగా ప్రపంచ వ్యాప్తంగా నిదర్శనాలు లభిస్తున్నాయి.

1642వ సంవత్సరం... అక్టోబర్ 23వ తేది.

ఆలివర్ క్రాంవెల్, బ్రిటిషు రాచరికం మీద యుద్ధాన్ని ప్రకటించాడు. 'వార్‌లిక్ షైర్', నార్తాంప్టన్ షైర్‌ల మధ్య ఇరుపక్షాలు పరస్పరం మొహరించి నిలబడ్డాయి. రెండు పక్షాలలో యోధులు గుర్రాలెక్కి తళతళమెరుస్తున్న కత్తులు, ధ్వజాలు అమర్చిన శూలాలతో పుడమితల్లికి రక్తతర్పణం ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నారు. యుద్ధం మొదలవుతున్నట్లుగా శృంగనాదం వినిపించింది. భూమిదద్దరిల్లేట్లుగా పరుగెత్తుతూ గుర్రాలు యోధులను ధూళిమేఘాలు నింగికెగసాయి. ఖణేల్, ఖణేల్ మంటూ కత్తుల రాపిడి..

తెగిపడుతున్న సైనికుల తలలు బంతుల్లా ఎగిరిపడుతున్నాయి. డొక్కల్లో బలంగా గుమ్ముకున్న శూలాల మూలంగా నేలకొరిగిన గుర్రాలు మరణయాతననుభవిస్తున్నాయి. ఏనుగు ఘీంకారాలతో, రక్తపుటేరులతో రణక్షేత్రం భీభత్సంగా తయారైంది. ఎక్కడ జూసినా గాయాల బాధతో హాహాకారాలు చేస్తూ గిలగిల కొట్టుకుంటున్న సైనికుల శరీరాలే కనిపిస్తున్నాయి. 'ఎడ్జ్‌హిల్' అనే పేరున్న ఈ రణక్షేత్రంలో అపారంగా రక్తపాతం సంభవించింది.

డిసెంబర్ 24వ తేది...

రాత్రి సమయం... కొంతమంది గొర్రెల కాపర్లు ఎడ్జ్‌హిల్ ప్రాంతం గుండా నడిచి వస్తున్నారు.

సడన్‌గా కత్తులు రాసుకున్న చప్పుడు... గుర్రాల సకిలింపులతో సైనికుల సింహనాదాలతో ఆ ప్రదేశం నిండిపోయింది. 'ఎడ్జ్‌హిల్' యుద్ధంలో మరణించిన సైన్యాలు, ప్రేత రూపంలో గొర్రెల కాపర్ల కళ్ళముందరే గాలిలో ప్రత్యక్షమై యుద్ధం మొదలుపెట్టాయి. గొర్రెల కాపర్లు ఆ రెండు భూతసైన్యాల మధ్య చిక్కుకుపోయ్యారు. ఈ పోరాటం తెల్లవారుఝామున మూడుగంటల దాక సాగింది. తరువాత భూత సైన్యాలు మాయమైపొయ్యాయి. అయితే భూతసైన్యాలు ఉపయోగించిన ఆయుధాల వల్ల గొర్రెల కాపర్లెవరికి గాయాలు తగల్లేదు. భయ కంపితులైన గొర్రెల కాపర్లు సమీపంలో ఉన్న 'కైంటన్' అనే గ్రామానికి పరుగెత్తుకెళ్ళి అక్కడి వారికి జరిగినదంతా చెప్పారు. దాంతో చుట్టు పక్కల గ్రామాల ప్రజలంతా ఆ రాత్రికి ఎడ్జ్‌హిల్‌కి చేరుకున్నారు. వాళ్ళందరి కళ్ళముందరే భూతసైన్యాలు మళ్ళీపోరాటం ప్రారంభించాయి. మరునాడు ప్రజలంతా కలిసి, చనిపోయిన సైనికుల ఆత్మశాంతికి ప్రార్థనలు జరిపించారు. అయితే భూతసైన్యాలు ఒక వారం ప్రశాంతంగా ఉండి మళ్ళీ పోరాటం మొదలుపెట్టాయి.

కింగ్ ఛార్లెస్ ఈ విషయాన్ని పరిశోధించటానికి ఆరుగురు సభ్యుల బృందాన్ని ఎడ్జ్‌హిల్‌కు పంపించాడు. వారిలో ముగ్గురు సైనిక కమాండర్లున్నారు..! [illegible] ఎదుట కూడ భూతసైన్యాలు ప్రత్యక్షమై పోరాటాలు సాగించాయి. ఈ సైనికాధికారులు భూతసైన్యాలలోని 'ప్రిన్స్ రూపర్ట్' అనే కమాండర్‌ను, ఇతర ప్రముఖులను గుర్తుపట్టారు.

మరో మూడు సంవత్సరాల తరువాత రాయల్ ఆర్మీ, నెస్బీ అనే చోట క్రాంవెల్ సైన్యాలతో తలపడ్డారు. ఈ యుద్ధంలో కూడ కొన్నివేల మంది మరణించారు. తరువాత వంద సంవత్సరాల పాటు అదే ప్రదేశంలో భూత సైన్యాలు



ప్రత్యక్షమై ప్రజల సమక్షంలో అదే యుద్ధాన్ని మళ్ళీ మళ్ళీ చేసాయి. కాలం గడించినకొద్దీ ప్రజలకు భూతసైన్యాలు కనబడటం తగ్గిపోయి, రణధ్వనులు మాత్రమే వినిపించాయి. తరువాత క్రమంగా ఆ ధ్వనులు కూడ నశించిపోయాయి.

1644 సంవత్సరం, జూలై 2వ తేదీన యార్క్‌షైర్‌లోని మార్స్టన్‌మూర్ వద్ద నాలుగు వేల మంది రాయల్ ఆర్మీ సైనికులు మరణించారు. ఈ సైనికుల ప్రేతాత్మలు సైనిక దుస్తుల్లో గుర్రాల మీద పరుగెడుతూ 1932వ సంవత్సరం దాక కనిపించాయి.

క్రాంవెల్‌కు చెందిన తిరుగుబాటుదళాలు ఛార్లెస్—1 ను ఓడించి అతడికి శిరచ్ఛేదం చేసాయి. చెషైర్‌లోని మార్పుల్ హాల్‌లో ఛార్లెస్

# GHOST STORY

ప్రేతం తల లేకుండా కనిపిస్తుండేది.

ఛార్లెస్—2 సింహాసనానికి తిరిగిరాగానే, క్రాంవెల్ అతడి సహచరులు జాన్ బ్రాడ్‌షా, జనరల్ ఇల్‌టన్ హత్యకావించబడ్డారు. లండన్‌లోని రెడ్‌లయన్ స్క్వేర్‌లో వీరి ప్రేతాత్మలు ఇప్పటికీ తిరుగుతూనే ఉన్నాయి. ఇవి 1660 సంవత్సరం నుండి కనిపిస్తున్నాయి. 1832లో క్రాంవెల్ భూతం డ్యూక్ ఆఫ్ వెల్లింగ్‌టన్‌కు కనిపించి పరిపాలనా వ్యవహారాల్లో సంస్కరణలు చెయ్యవలసిందిగా ఆదేశించింది.

మొదటి ప్రపంచయుద్ధంలో జర్మన్స్, మిత్రపక్షాల సైన్యాలు భూతసైన్యాలతో అనుభవాన్ని చవిచూసాయి. 1914 ఆగస్టు 26వ తేదీన జరిగిన యుద్ధంలో, భూతసైన్యాల జోక్యం మూలంగా జర్మన్ల ధైర్యం సన్నగిల్లింది. 1415లో 'అగిన్‌కోర్టు' యుద్ధంలో మరణించిన విలుకాళ్ళు మొదటి ప్రపంచ యుద్ధంలో జర్మన్ సైన్యాల మీద విరుచుకుపడ్డారు. ఆదనుగా తీసుకొని బ్రిటిషు సైన్యాలు ఉపసంహరించుకొని సురక్షిత స్థానాలకు తరలిపోయారు. 1951 ఆగస్టు 4వ తేదీన ఫ్రాన్స్‌లో ఇద్దరు స్త్రీలకు నిర్మానుష్యమైన ప్రాంతంలో ఫిరంగుల మోత వినిపించింది. తరువాత పరిశీలనలో ఇవి 1942లో జరిగిన, నార్మండే యుద్ధానికి చెందినవిగా తేలింది.

మయూరి వీక్లీ

# అద్భుత ప్రపంచం

## బాహు మూలలతో పఠనం

కళ్ళకి గంతలు కట్టుకుని జన ప్రవాహం లాంటి రద్దీలో వాహనాలు నడపటం లాంటి ఫీట్స్ మనందరికి తెలుసున్నదే. కళ్ళకి గంతలు కట్టుకుని చూపు లేకుండా చూపున్న వారిలా కొన్ని పనులు చేసి చూపించటమే ఈ ఫీట్స్ వెనుక ఉద్దేశం. కానీ ఈ తంతు వెనకాల ఓ మీమాంస అప్పటికీ ఇప్పటికీ అపరిష్కృతంగానే వుండిపోయింది. కళ్ళకు గంతలు కట్టుకున్నా ఏదో రకంగా చూడగలగటమే ఇందులో కీలకం అని చాలా మంది ఉద్దేశం. ఈ ఉద్దేశం ఎంత బలంగా వుందో ఇది కాదన్న అభిప్రాయం అంత బలంగానూ వుంది.



ఏ పరిశోధనలూ పూర్తిగా నిర్ధారించి చెప్పలేకపోయినా లాజిక్‌కి అందక పోయినా ఆశ్చర్యకరమైన అద్భుతశక్తి కొంతమందికి ఉందని చాలా మంది పరిశోధకులు తేల్చి చెప్పారు.

ఈ పరిశోధనలు చేసినవారు, జరిగిన స్థలాలు నమ్మదగినవవటం మరో విశేషం. అమెరికాలోని ఫిలడెల్ఫియా విశ్వవిద్యాలయం, రష్యాలోని జాతీయ పెడగోగికల్ సంస్థ కొన్ని పరిశోధనలు జరిపింది.

ఈ పరిశోధనలు సత్యరూపాలుగా వుండటానికి మరింత ఆస్కారం అవన్నీ పిల్లల మీద జరపటం. కళ్ళతోటే కాకుండా శరీరంలోని ఇతర భాగాలతో చదవ గల శక్తి కొంతమంది పిల్లలకి ఉందన్న సంగతి ఈ పరిశోధనల ద్వారా నిర్ధారణ అయ్యింది.

స్పర్శ ద్వారా గానీ లేదా ఇతర శరీర భాగాల ద్వారా గానీ పిల్లలు ప్రదర్శించగలుగుతున్న ఈ శక్తి గలవారికి SKIN- SEERS అని పేరు పెట్టారు. ఇలా చదివే ప్రక్రియకు SKIN READING గా వ్యవహరిస్తున్నారు.

ఆస్ట్రేలియాలో ఓ పాప అతి చిన్న ప్రింట్‌లో వున్న వ్యాసాన్ని తన వేలి కొసలతోటి, కాలి వేళ్ళ అంచులతోటి స్పృశించి అనర్గళంగా చదివేసింది. రష్యాకి చెందిన రోసా కులెషోవా ఇటువంటి విద్యని తను మరణించే వరకూ ప్రదర్శించింది. రష్యాలో ఇటువంటి చర్యలని సాంకేతికంగా DERMO OPTICS అంటారు.

ప్రపంచ వ్యాప్తంగా ఇలాంటి సంఘటనలు జరిగినా అన్నింటికన్నా అద్భుతమైనవి చైనాలో జరుగుతున్నాయి. ఫాం షైల్ జరిపిన పరిశోధనల్లో పద్నాలుగురు బాలబాలికలు కళ్ళతో కాకుండా ఇతర శరీర భాగాలతో చదివే ప్రక్రియలో చిత్ర విచిత్రాలు ప్రదర్శించారు.

కళ్ళకు గట్టిగా గంతలు కట్టుకున్న ఒక పాప న్యూస్ పేపర్ని చెవి దగ్గర పెట్టుకుని, టెలిఫోన్ ద్వారా వింటున్నంత స్పష్టంగా మొత్తం పేపర్లో విశేషాల్ని చదివింది. దీనికన్నా చిత్రంగా మరో నలుగురు పిల్లలు పేపర్లని తమ చంకల్లో పెట్టుకోగానే చదవగలిగారు.

ఈ చర్మ పఠనానికి వెనుక చాలా మంది చాలా అభిప్రాయాలు వ్యక్తీకరించారు. ప్రింట్స్‌ని తాకగానే ఆ స్పర్శ ఈ పిల్లలకి తెలియకుండానే అసంకల్పంగా డీకోడింగ్ లాంటి ప్రక్రియ జరిగి వీరికి చదువుతున్నట్టు బైటికి చెప్పగలిగే శక్తి వస్తోందని పలువురి పరిశోధకుల అభిప్రాయం.

ఏది ఏమైనా ఎవరూ ఇంతవరకు ఇతమిద్ధంగా తేల్చి చెప్పలేకపోతున్న అద్భుతచర్య ఈ చర్మపఠనం. అయినా అందరూ బాహు మూలలతో కూడా చదవగలుగుతున్న ఈ అద్భుతానికి ఆశ్చర్యపోతున్నారు.

— రావు.